వరంగల్ జాయింట్ కమిషనర్‌గా శేషాద్రిచారి

హనుమకొండ, డిసెంబర్ 4 : రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ (కమర్షియల్ టాక్స్ – 1) డిపార్ట్‌మెంట్ జాయింట్ కమిషనర్లు, అడిషనల్ కమిషనర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. ఇందులో భాగంగా వరంగల్ జాయింట్ కమిషనర్‌గా ఆర్ శేషాద్రిచారికి పోస్టింగ్ ఇస్తూ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్ ఏఎం రిజ్వీ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం శేషాద్రిచారి బేగంపేట జాయింట్ కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఎగ్జిస్టింగ్ వేకెన్సీగా ఉన్న వరంగల్‌కు జాయింట్ కమిషన్‌గా శేషాద్రిచారిని బదిలీ చేశారు.

రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

హసన్‌పర్తి, నవంబర్ 4: భారత రాజ్యాంగంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగుల రమేశ్ అన్నారు. భారతరాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో సీఐటీయూ, కేవీపీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి మంద సంపత్, మహేశ్, అశోక్, మల్లేశం పాల్గొన్నారు.

డిగ్రీ సెమిస్టర్ పరీక్షల్లో 20 మంది డిబార్

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 4 : కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలో జరిగిన డిగ్రీ సెమిస్టర్ పరీక్షల్లో 20 మంది విద్యార్థులు మాల్‌ప్రాక్టీసు కింద బుక్ అయినట్లు పరీక్షల నియంత్రణాధికారి నరసింహాచారి ఒక ప్రకటనలో తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలోని పరీక్షా కేంద్రాల్లో 16 మంది, వరంగల్ జిల్లాలోని పరీక్షా కేంద్రాల్లో నలుగురు ఉన్నట్లు నరసింహాచారి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి తిరుమలాదేవి తెలిపారు.

ఎన్నికల ప్రచార శిబిరాల వద్ద ఉన్న ఓటర్లు

ప్రశాంతంగా రైల్వే గుర్తింపు ఎన్నికలు

మొదటి రోజు 50శాతం పోలింగ్

కాజీపేట, డిసెంబర్ 4 : కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలో మూడు రోజుల పాటు జరిగే వన్ యూనియన్, వన్ ఇండస్ట్రీ రైల్వే గుర్తింపు ఎన్నికల పోలింగ్ బుధవారం ప్రారంభమైంది. రైల్వే ఎన్నికల అధికారులు కాజీపేటలోని డీజిల్ ట్రైనింగ్ కళాశాలలో రెండు, ఇంజినీరింగ్ కార్యాలయం, లోకో షెడ్డు, ఎలక్ట్రికల్ లోకో షెడ్డులో ఒక్కో పోలింగ్ కేంద్రం చొప్పున ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 8గంటల వరకు సాగింది. మొదటి రోజు 50 శాతం పోలింగ్ జరిగినట్లు పలువురు నేతలు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద, రైల్వే ఆర్పీఎఫ్ సిబ్బందితో పాటుగా లా అండ్ ఆర్డర్ పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. పోలింగ్ కేంద్రాలను కాజీపేట ఏసీపీ తిరుమల్, సీఐ సుధాకర్‌రెడ్డి సందర్శించారు.

సర్వే ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

కలెక్టర్ ప్రావీణ్య

ధర్మసాగర్, డిసెంబర్ 4 : మండలంలోని ముప్పారం, దేవునూరు ఫారెస్ట్ భూముల సర్వే ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ప్రావీణ్య అధికారులకు సూచించారు. బుధవారం మండలంలోని ముప్పారం, దేవునూరు నోటిఫై చేసిన ఫారెస్ట్ భూములను పరిశీలించి సర్వే వివరాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ గ్రామాల పరిధిలో ఎంత మంది రైతులు ఉన్నారు? సాగు భూముల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులతో ఆమె మాట్లాడారు. భూముల విషయంలో రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఫారెస్ట్, రెవెన్యూ భూములు గుర్తించేందుకు చేపట్టిన సర్వేను ఆయా శాఖల అధికారులు వేగంగా పూర్తి చేయాలన్నారు. ఆర్డీవో రాథోడ్ రమేశ్, తహసీల్దార్ సదానందం, ఫారెస్ట్, సర్వే అధికారులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలను పరిశీలించి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చేపట్టిన తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, ఇతర మరమ్మతులను త్వరగా పూర్తి చేయాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. డీఈవో వాసంతి, డీఆర్డీవో శ్రీనివాస్, ఎంపీడీవో అనిల్‌కుమార్, ఎంఈవో రాంధన్ పాల్గొన్నారు.

ధర్మసాగర్ : ముప్పారం, దేవునూరు ఫారెస్ట్ భూముల మ్యాప్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

సమస్యలు పరిష్కరించాలని వినతి

హనుమకొండ : పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శుల ఫోరం బాధ్యులు కలెక్టర్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి సమస్యలను ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేశ్, కేంద్ర సంఘం నేతలు శ్యామ్ సుందర్, సారంగపాణి, కార్యదర్శుల ఫోరం అధ్యక్షుడు అశోక్, కార్యదర్శి నరేశ్, కోశాధికారి రాజు, కేంద్ర సంఘం అసోసియేట్ అధ్యక్షుడు రఫీ, వెంకటేశం, శ్రీనివాస్, అర్శం శ్రీనివాస్, వేణు మాధవ్, యాదగిరి, వెంకన్న, కిశోర్, సతీశ్, లావణ్య పాల్గొన్నారు. కాగా, 2024 బ్యాచ్‌కు చెందిన ట్రైనీ ఐపీఎస్ మనన్ కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు మరో అవకాశం

హనుమకొండ : వరంగల్ – ఖమ్మం – నల్లగొండ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ నియోజకవర్గం ఓటరు నమోదుకు మరో అవకాశం కల్పించారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోనివారు, వివిధ కారణాలతో దరఖాస్తులు తిరస్కరించిన వారు ఈ నెల 9వ తేదీలోగా ఆన్‌లైన్‌లో ఫారం 19 ద్వారా దరఖాస్తు చేసుకునే వెసులుబాటును రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కల్పించారు. ప్రధానంగా కట్ ఆఫ్ తేదీ తర్వాత ఉత్తీర్ణులై ఉండడం, దరఖాస్తుల్లో వివరాలు, ఫొటో సరిగా లేకపోవడం, నోటిఫైడ్ అధీకృత అధికారి కౌంటర్ సంతకం మిస్సింగ్, దరఖాస్తు వెంట మెమో, ప్రొవిజన్ సర్టిఫికెట్లు, అర్జీదారు సంతకం లేకపోవడం వంటి కారణాలతో రిజక్ట్ చేసినట్లు అధికారులు వివరించారు. ప్రస్తుతం అన్ని ధ్రువీకరణ పత్రాలతోపాటు దరఖాస్తులో అన్ని వివరాలు సరిగ్గా పూరించి ఆన్‌లైన్‌లో గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఈసంపెల్లి సంజీవ

7న ఆటోల బంద్‌ను విజయవంతం చేయండి

మన తెలంగాణ ఆటోడ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ సంజీవ

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 4: కాంగ్రెస్ పార్టీ ఆటోడ్రైవర్లకు ఇచ్చిన హామీల అమలు కోసం ఈ నెల 7న రాష్ట్రవ్యాప్త ఆటోల బంద్‌ను విజయవంతం చేయాలని మన తెలంగాణ ఆటోడ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర కాన్వీనర్ ఈసంపల్లి సంజీవ పిలుపునిచ్చారు. బుధవారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆటో, క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి రూ.12వేలు ఇస్తామని, ఆటోకార్మిక రంగానికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటోడ్రైవర్లు ఉపాధి కోల్పోయి, కుటుంబానికి పోషించుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మండిపడ్డారు. సమస్యల పరిష్కారం కోసం నిర్వహించతలపెట్టిన ఆటోల బంద్‌కు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. సమావేశంలో మంద శ్రీధర్‌రెడ్డి, మడికొండ బాబు, కలకోట్ల జయరాం, మామిడాల వెంకన్న, బొల్లం సంజీవ, పరశురాములు, శంకర్‌నాయక్, శంకర్, గుండా రమేశ్, నిరంజన్ పాల్గొన్నారు.

పొదుపుతో ఆర్థిక స్వావలంబన సాధించాలి

శాయంపేట, డిసెంబర్ 4 : ప్రతి ఒక్కరూ పొదుపు చేసి ఆర్థిక స్వావలంబన సాధించాలని శాయంపేటలోని అయ్యప్ప పరపతి సంఘం అధ్యక్షుడు సామల భిక్షపతి అన్నారు. సంఘం ద్వితీయ వార్షికోత్సవం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా అయ్యప్ప మాలధారణ, శబరిమల యాత్ర ఖర్చుల కోసం సంఘ సభ్యులు ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున 50 మందికి అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు దిడ్డి రమేశ్, కార్యదర్శి బొల్లపల్లి సదానందం, కోశాధికారి మార్త సుమన్, వినుకొండ రాజ్‌కుమార్, బాసాని బాలకృష్ణ గట్టు కిషన్ పాల్గొన్నారు.

ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల తనిఖీ

కమలాపూర్, డిసెంబర్ 4 : మండలంలోని కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గూడూరు, అంబాల గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్యాధికారి అప్పయ్య బుధవారం తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రాల్లో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని, ఎన్‌సీడీ వ్యాధిగ్రస్తుల వివరాలు నమోదు చేయాలని సూచించారు. రికార్డులను పరిశీలించి ఓపీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రోగ్రాం ఆఫీసర్ మదర్ అండ్ చైల్డ్ హెల్త్ డాక్టర్ నాగరాజు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు మాధవి, అరుణ్‌కుమార్, ఆరోగ్య విస్తరణాధికారి రవీందర్ పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ అప్పయ్య

కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల ప్రత్యేక క్యాంపులు

వరంగల్ : జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు డీఎంహెచ్‌వో అప్పయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పురుషులు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను ప్రోత్సహించాలని, ఎలాంటి అపోహలకు తావు లేకుండా కుట్టు, కోత లేని ఆపరేషన్లు చేస్తామని తెలిపారు. ఈ నెల 7వ తేదీన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (హసన్‌పర్తి), 9న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (వంగర), 10న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పరకాల)లో డాక్టర్ యాకూబ్ పాషా పురుషులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేస్తారన్నారు. ప్రతి రోజు 30 మందికి ఆపరేషన్లు నిర్వహిస్తామని తెలిపారు.

బాలికలపై అకృత్యాలను అరికట్టాలి

మడికొండ, డిసెంబర్ 4 : బాలికలపై అకృత్యాలను అరికట్టాలని మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు అన్నారు. మడికొండలో మై చాయిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం బాలికలపై అకృత్యాలు, లైంగిక వేధింపులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి ఉపాధ్యాయులు వివరించాలన్నారు. ఏఎస్సై చంద్రమౌళి, హెచ్ఎం సంధ్య, ఫౌండేషన్ సీనియర్ కౌన్సిలర్ రత్నశ్రీ, మెట్టుగుట్ట చైర్మన్ రఘుచందర్, బైరి లింగమూర్తి, వస్కుల శంకర్, సందెల విజయ్, రవి, శ్రీను, నీలం రజిని, జ్యోతిఅమర్‌నాథ్, వినయ్, సాయిలు, రాజు, భాస్కర్, సట్ల వెంకన్న పాల్గొన్నారు.

ఆశ వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలి

- పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి
- కలెక్టరేట్ ఎదుట ఆశ వర్కర్ల ధర్నా

హనుమకొండ, డిసెంబర్ 4 : తమకు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని, పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని ఆశవర్కర్లు డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశవర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అంతకుముందు ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీగా చేరుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి, ఆశవర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు రాగుల రమేశ్ మాట్లాడుతూ ఆశ వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని, బకాయి ఉన్న లెప్రసీ, టీబీ, పల్స్ పోలియో, ఎన్డీడీ సర్వే డబ్బులు వెంటనే చెల్లించాలని, ఏడాదికి నాలుగు జతల యూనిఫారాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5లక్షలు చెల్లించాలని, ఇస్తున్న పారితోషకాల్లో సగం పెన్షన్‌గా నిర్ణయించాలని, ప్రతి ఆదివారం, పండుగలకు సెలవులు ఇవ్వాలన్నారు. ఏటా వేతనంతో కూడిన 20 రోజులు క్యాజువల్ లీవులు మంజూరు చేయాలన్నారు. డీఆర్వో వైవీ గణేశ్‌కు వినతిపత్రం అందజేశారు. ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు శ్వేత, యాకూబీ, కల్పన, సంధ్య, పుతిలి, రజిత, శ్రీవాణి, శోభ, కవిత, రమ, సూర్యకళ, సరిత, సుకన్య, సునీత, నవమణి, 300 మంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

కలెక్టర్ ఎదుట ధర్నా చేస్తున్న ఆశ వర్కర్లు

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి

కమలాపూర్, డిసెంబర్ 4 : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం కమలాపూర్‌లోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం, మాడల్ స్కూల్, ఎంజేపీ బాలికల, బాలుర విద్యాలయాలతో పాటు గూడూరు, కమలాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. విద్యాలయాల్లో మధ్యాహ్న భోజనం, కూరగాయలు, బాత్‌రూంలు, స్టోర్ రూంలను పరిశీలించారు. కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు బాత్‌రూంలు సరిపోవడం లేదని, ప్రహరీ ఎత్తు పెంచాలని ప్రత్యేకాధికారి అర్చన అదనపు కలెక్టర్‌కు విన్నవించారు. వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. జిల్లా వైద్యాధికారి అప్పయ్య, తహసీల్దార్ సురేశ్‌కుమార్ ఉన్నారు.

కేజీబీవీ పరిసరాలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి

పెద్దపల్లికి తరలిన గ్రూప్–4కు ఎంపికైన ఉద్యోగార్థులు

హనుమకొండ : టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్–4 పరీక్షలో ఎంపికైన జిల్లాకు చెందిన 208 మంది ఉద్యోగార్థులు పెద్దపల్లిలో సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా నియామక పత్రాలు అందుకునేందుకు బుధవారం తరలివెళ్లారు. కలెక్టరేట్ ఎదుట ఐదు బస్సులను అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.

కేయూలో సైబర్ క్రైమ్స్‌పై అవగాహన

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 4 : కాకతీయ విశ్వవిద్యాలయ ఎంఫార్మసీ, బీఫార్మసీ నూతన విద్యార్థులకు ఓరియంటేషన్‌లో భాగంగా కోర్స్ స్ట్రక్చర్, పరీక్ష నిబంధనలు, ప్రమోషన్ రూల్స్, ప్రయోగశాలలు, గ్రంథాలయాల వివరాలను ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ప్రసాద్ వివరించారు. వీటితోపాటు 'సైబర్ క్రైమ్స్–ఒక అవగాహన' అనే అంశంపై విశ్వవిద్యాలయ ప్రజా సంబంధాల అధికారి పృథ్వీరాజ్ పవర్‌పాయింట్ ప్రెజెంట్ చేసినట్లు వెల్లడించారు. సైబర్ క్రైమ్‌కు గురైన వారు ఎలా స్పందించాలి? సోషల్ మీడియాలో పాటించాల్సిన నియమాలు.. డిజిటల్ అక్షరాస్యత.. ఎటువంటి లింక్‌లకు స్పందించాలి.. స్పందించకూడని లింక్‌లు.. ఈ మధ్య ఎక్కువగా వింటున్న డిజిటల్ అరెస్టుతోపాటు ఎవరిని సంప్రదించాలి.. సైబర్ క్రైమ్‌కు గురికాగానే 'గోల్డెన్ అవర్'లో చేయాల్సిన పనులు తదితర డిజిటల్ హైజీన్‌పై వివరించినట్లు తెలిపారు.

సైబర్ క్రైమ్స్‌పై అవగాహన కల్పిస్తున్న పృథ్వీరాజ్, విద్యార్థులు

అవినీతి రహిత సమాజం నిర్మిద్దాం

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 4 : పిల్లలు బాల్యం నుంచే అవినీతి రహిత సమాజం నిర్మాణం ఆవశ్యకతను గ్రహించి ఉండాలని ఏసీబీ ఇన్‌స్పెక్టర్ సమ్మయ్య అన్నారు. అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో అవినీతి నిర్మూలన వారోత్సవాల్లో భాగంగా బుధవారం హనుమకొండ ప్రభుత్వ మర్కజీ ఉన్నత పాఠశాలలో 'అవినీతి ఏ విధంగా ప్రజాస్వామ్యం, ఆర్థిక వ్యవస్థను బలహీన పరుస్తుంది' అనే అంశంపై జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీకి 10 పాఠశాలల నుంచి 30 మంది విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో హనుమకొండ మండల విద్యాశాఖ అధికారి విజయకుమార్, మర్కజీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామారావు పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి గగనశ్రీ, ద్వితీయ స్థానాన్ని యోష్ణప్రియ గెలుచుకున్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏసీపీ ఇన్‌స్పెక్టర్ సమ్మయ్య

దాడి జరిగిన స్థలాన్ని పరిశీలించిన ఏసీపీ

కాజీపేట, డిసెంబర్ 4 : కాజీపేట పట్టణం బాపూజీనగర్‌లో వృద్ధ వ్యాపారి అలువాల మాలకొండయ్యపై హత్యాయత్నం జరిగిన స్థలాన్ని బుధవారం కాజీపేట ఏసీపీ తిరుమల్ సందర్శించారు. వ్యాపారి ఇంటి, దుకాణ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. వృద్ధ వ్యాపారి పై యువకుడు విచక్షణారహితంగా దాడికి పాల్పడడానికి గల కారణాలపై ఏసీపీ కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. పాత కక్షలు ఏమైనా ఉన్నాయా? వ్యాపారంలో ఎప్పుడైనా గొడవ జరిగిందా? ఆ యువకుడు ఇంటి, దుకాణం పరిసర ప్రాంతంలో ఏమైనా తిరిగేవాడా అంటూ ఆరా తీశారు. దాడి చేసిన తర్వాత యువకుడు ఎటు వైపు పరిగెత్తాడు? అనంతరం పలు ఇళ్లల్లో ఉన్న సీసీ కెమెరాలను మరోసారి ఆయన పరిశీలించారు. కాగా, మంగళవారం రాత్రి యువకుడి కత్తి దాడిలో గాయపడిన మాలకొండయ్యను నగరంలోని ప్రైవేట్ దవాఖానలో కుటుంబ సభ్యులు చేర్పించారు.

దాడి జరిగిన స్థలాన్ని పరిశీలిస్తున్న ఏసీపీ తిరుమల్

నిట్‌లో 'గ్లోబల్ ఇన్నియేటివ్ ఆఫ్ అకాడమిక్ నెట్‌వర్క్స్' కోర్సు ప్రారంభం

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 4 : నిట్‌లోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ సివిల్ ఇంజినీరింగ్‌లో ఈ నెల 3 నుంచి 7 వరకు ఎకో హైడ్రోలాజికల్ మోడలింగ్‌పై జియాన్ (గ్లోబల్ ఇన్నియేటివ్ ఆఫ్ అకాడిమిక్ నెట్‌వర్క్స్) కోర్సును నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి ప్రొఫెసర్ ఎస్.శ్రీనివాసరావు, పూర్వవిద్యార్థుల వ్యవహారాలు, సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ వెంకట్‌రెడ్డి సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాతావరణ మార్పులు ప్రధాన సమస్యగా మారాయని, నీరు, వృక్ష సంపద, నేలను అర్థం చేసుకోవడం ప్రస్తుత సవాళ్లను ఎదుర్కోవడానికి సహాయపడుతుందని, ఈ అంశాలను కవర్ చేయడమే కోర్సు లక్ష్యమన్నారు. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా కనెక్టికట్ విశ్వవిద్యాలయ డీన్ ప్రొఫెసర్ ఇంద్రజిత్ చౌబే, నిట్ సివిల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ వంశీకృష్ణ కోర్సు అందిస్తారన్నారు. దేశవ్యాప్తంగా అధ్యాపకులు, పీహెచ్‌డీ స్కాలర్లు, రీసెర్చ్ సైంటిస్టులతో సహా 42 మంది పార్టిసిపెంట్లు ఈ కోర్సులో పాల్గొంటున్నారు.

జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి

తహసీల్దార్‌కు జీఎంపీఎస్ వినతి

ఐనవోలు, డిసెంబర్ 4 : ప్రజాభవన్ ముట్టడిని జయప్రదం చేయాలని గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం మండల కార్యదర్శి నల్లబెట్ట చిన్న రాజు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో తహసీల్దార్ విక్రమ్‌కుమార్‌కు జీఎంపీఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ గొల్ల, కురుమలకు రూ. 2 లక్షల నగదు బదిలీ ద్వారా రెండో విడుత గొర్రెల పంపిణీ చేస్తామని హామీనిచ్చి మోసం చేస్తున్నందుకు నిరసనగా ఈ నెల 9న ప్రజాభవన్ ముట్టడి చేపట్టనున్నట్లు తెలిపారు. రాజారపు రాజు, మాజీ సర్పంచ్ కావటి స్వామి, పొన్న ఎల్లయ్య, రత్నగిరి రాజు, రాజారపు అశోక్, ఈరబోయిన చంద్రయ్య, వీరబోయిన రాజు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న జీఎంపీఎస్ నాయకులు

వానర సేన వీరంగం

శాయంపేట: మండల కేంద్రంలోని శ్రీమత్స్యగిరి స్వామి ఆలయంలో వందలాది కోతులు బీభత్సం సృష్టిస్తున్నాయి. భక్తులను బెదిరించడం, గర్భగుడిలోకి వెళ్లి హడలెత్తిస్తున్నాయి.

మానసిక దివ్యాంగులకు అన్ని హక్కులు ఉంటాయి

డిస్ట్రిక్ట్ జడ్జి రమేశ్‌బాబు

హనుమకొండ, డిసెంబర్ 4 : మానసిక దివ్యాంగులకు అన్ని హక్కులు ఉంటాయని జిల్లా జడ్జి రమేశ్‌బాబు అన్నారు. అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్, కేయూ పాలకమండలి సభ్యురాలు అనితారెడ్డి అధ్యక్షతన డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసు ఆధ్వర్యంలో హెల్త్ డిపార్ట్‌మెంట్ సహకారంతో దివ్యాంగుల వారోత్సవాల్లో భాగంగా బుధవారం హనుమకొండలోని స్పందన మనో వికాస కేంద్రంలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల హక్కులపై అవగాహన, ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా జడ్జి, విశిష్ట అతిథులుగా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ క్షమాదేశ్ పాండే, వరంగల్ జిల్లా జడ్జి సాయికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన బాలబాలికలను కంటికి రెప్పలా కాపాడుకోవాలన్నారు. గుర్తింపు కార్డులు, పెన్షన్ కార్డుల ప్రక్రియ సులభతరం చేయాలని కలెక్టర్, సంబంధిత అధికారులకు డీఎల్ఎస్ఏ తరపున లెటర్ పెడతామని తెలిపారు. పిల్లలు ఆడిపాడి అలరించగా, అడిషనల్ డీఎంహెచ్‌వో మదన్‌కుమార్, అశోక్‌రెడ్డి, సుచరిత, వసుధ, హరిత, రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా జడ్జి రమేశ్‌బాబు

ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

ఎల్కతుర్తి : మండల విద్యావనరుల కేంద్రంలో బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా జరిగింది. దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఎంఈవో చదువుల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అందించే ఉపకరణాల పంపిణీ, రవాణా భత్యం, ఎస్కార్ట్ అలవెన్స్ గురించి వివరించారు. ఐఈఆర్పీ సుమన్, సీఆర్పీలు రాజు, రవికుమార్, సురేశ్, నరసింగం పాల్గొన్నారు.

వైద్య శిబిరం ప్రారంభిస్తున్న సీపీ అంబర్ కిశోర్ ఝా

వైద్య శిబిరం ప్రారంభించిన సీపీ

హనుమకొండ, డిసెంబర్ 4 : అంతర్జాతీయ దివ్యాంగుల వారోత్సవాల్లో భాగంగా బాలసముద్రంలోని మల్లికాంబ మనో వికాస కేంద్రంలో చక్రవర్తి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా ప్రారంభించారు. మల్లికాంబ కేంద్రానికి తన వంతు సహాయం చేస్తానని హామీనిచ్చారు. మల్లికాంబ కేంద్రంలోని పిల్లలకు ఉచితంగా వైద్య చేయనున్నట్లు ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తరుణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ప్రతి నెలా తమ వంతుగా రూ. 15వేల ఆర్థికసాయం అందజేయనున్నట్లు చెప్పారు. శిబిరంలో డాక్టర్లు శ్రవణ్, వైశాలి, ప్రత్యూష, ఆస్పత్రి సీఈవో సూర్యప్రకాశ్, కేంద్రం నిర్వహకులు బండా రామలీల, కల్యాణ్ పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న హిందూ ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు

బంగ్లాద